విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల    బుధవారం 19 మార్చి 2025    పేజీలు : 5 వేల : 2.00


## సీఎంని కలిసిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య



అసెంబ్లీలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంత్రులు ప్రజా ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఇల్లందు నియోజకవర్గ, ప్రజా సమస్యలపై వినతి పత్రం అందజేశారు. గత ఫిబ్రవరి నెలలో హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డిని ప్రజా సమస్యలపై కలిసేందుకు ప్రయత్నించి అవకాశం రాకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ అంశం ఇటీవల అసెంబ్లీలోను ముఖ్యమంత్రి స్పందిస్తూ తాను కమ్యూనిస్టులను అభిమానిస్తానని ప్రజా సమస్యలపై వచ్చే వారిని కలిసేందుకు ఇష్టం చూపుతానని తెలిపారు.


## ఇంటికే భద్రాద్రి సీతారాముల కల్యాణ తలంబ్రాలు



**-భక్తులకు అవకాశాన్ని కల్పించిన టీజీఎస్ఆర్టీసీ...**

**హుజురాబాద్, మర్చి 18(మనవార్త)** శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రుల కల్యాణ తలంబ్రాలను కోరుకున్న భక్తుల ఇళ్లకు చేర్చాలని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. తెలంగాణ దేవాదాయ శాఖ సహకారంతో రాములోరి కల్యాణ తలంబ్రాలను ప్రతి ఇంటికి అందించే పవిత్ర కార్యక్రమానికి సంస్థ శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా టీజీఎస్ఆర్టీసీ వారు మాట్లాడుతూ తలంబ్రాలు కావాల్సిన భక్తులు టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాల లో రూ. 151 చెల్లించి వివరాలను నమోదు చేసుకోవాలి అన్నారు. శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవం అనంతరం ఈ తలంబ్రాలను భక్తులకు సంస్థ హెూం డెలివరీ చేస్తుంది. హుజురాబాద్ డిపో లో మంగళవారం భద్రాద్రి శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్‌ను టీజీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ గారు ఆవిష్కరించి,తలంబ్రాల బుకింగ్‌ను ప్రారంభించారు. భద్రాద్రిలో ఏప్రిల్ 6న అంగరంగ వైభవంగా జరిగే శ్రీరామనవమి వేడుకలకు వెళ్లలేని భక్తులు ఈ సేవల్ని వినియోగించుకోవాలని టీజీఎస్ఆర్టీసీ కోరుతోందని డిపో మేనేజర్ రవీంద్రనాథ్ అన్నారు. రాష్ట్రంలోని అన్ని లాజిస్టిక్స్ కౌంటర్లతో పాటు ఆన్‌లైన్ ద్వారా కూడా తలంబ్రాలను బుక్ చేసుకోవచ్చని చెప్పారు. డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ చంద్ర మౌళి వద్ద నేరుగా ఆర్డర్లను స్వీకరిస్తారని తెలిపారు. తలంబ్రాల సేవను పొందాలనుకునే భక్తులు టీజీఎస్ఆర్టీసీ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ చంద్ర మౌళి :9154298559,హుజురాబాద్ కౌంటర్:9281471199,జమ్మికుంట కౌంటర్ :9014363256 సెంటర్ ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రవీంద్రనాథ్ డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ చంద్ర మౌళి, రవీందర్ రెడ్డి సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ ఆఫీస్ సూపరిండెంట్(పి), అకౌంటెంట్ (ఎఫ్), రమేష్ బాబు( ఏడి సి), రాజేశం (ఆర్ టీ), రమేష్ సిస్టం సూపర్ వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా నిలుస్తున్న గంద్రపల్లి సేవ ఫౌండేషన్..



**జమ్మికుంట, మార్చి 18( మన వార్త (ప్రతినిధి ):** జమ్మికుంట మండలం గంద్రపల్లి గ్రామం గంద్రపల్లి సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఊరికి ఉపకారి. తనకున్నంతలో మరొకరికి సహాయం ఆపదలో ఆదుకునే గుణం పేదల పక్షాన బిసి బిడ్డ తాత లాంటి ఆస్తులు లేవు అమ్మానాన్న సంపాదించింది ఇవ్వకున్నా తాను సంపాదించిన తనకున్నంత ఎంతో కొంత సాయం చేసే గొప్ప గుణవంతుడు పేదలకు సాయం చేయాలని ఆదర్శంగా నిలుస్తున్న గాదె ప్రభాకర్ పటేల్ సేవే లక్ష్యంగా తన గ్రామంలో నిరుపేదలకు తోచినంత సహాయం చేస్తూ అండగా నిలుస్తున్నాడు. ఇటీవల గ్రామంలో మాదారపు రాధమ్మ అనారోగ్యంతో మృతి చెందగా గంద్ర పల్లి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాదె ప్రభాకర్ పటేల్ మృతురాలి కుటుంబానికి 50కిలో బియ్యం అందించారు. గంద్రపల్లి శాశ్వత ఫౌండర్ పుల్లయ్య లింగారావు రూ 2,000 అందించారు. గ్రామంలో ఎవ్వరికీ ఆపద వచ్చినా అండగా ఉంటూ తనవంతు సహాయం చేస్తానని గంద్రపల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ప్రభాకర్ పటేల్ చెప్పారు.

# రాజీవ్ యువ వికాసం

## అర్హులైన నిరుద్యోగ యువకులకే




అర్హులైన నిరుద్యోగ యువకులకే రాజీవ్ యువ వికాసం పథకం వర్తింపజేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గ్రామాల్లో ఉండే నిరుద్యోగ యువకులతోపాటు ఎమ్మెల్యేల వెంట ఉన్న కార్యకర్తలకు సైతం ఈ స్కీమ్ కింద స్వయం ఉపాధి కల్పించాలని, కాకపోతే వారంతా కచ్చితంగా అర్హులై ఉండాలని సూచించారు. ఇందుకోసం రాబోయే 2 నెలల్లో ఎమ్మెల్యేల చేతుల్లో రూ. 6 వేల కోట్లు పెట్టబో తున్నట్లు చెప్పారు. అర్హుల గుర్తింపు కోసం ఎమ్మెల్యేలు మండలాల్లో మీటింగులు పెట్టుకోవాలని సూచించారు. పారదర్శకంగా పథకాన్ని అమలు చేయాలని, అర్హులకు మాత్రమే ఇవ్వాల ని తెలిపారు. అసెంబ్లీ ప్రాంగణంలో సోమవారం రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడారు."ఈ పథకంలో మన వెంబడి ఉండి అర్హత కలిగిన కార్యకర్త లు, గ్రామాల్లో ఉండే నిరుద్యోగ యువకులందరికీ పని కల్పించొచ్చు. కానీ, అర్హత ఉందా? లేదా? అని చూడా ల్సిన బాధ్యత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలదే. ఐదంతస్తుల భవనం ఉన్నా రూ. 5 లక్షలు ఇస్తా అంటే కుదరదు. గతంలో అలా చేసినోళ్లు ఎక్కడ ఉన్నారో చూస్తున్నాం. ఇప్పుడు అలా నచ్చది. నిజమైన నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం పథకం అందాలి. దాంతో ప్రభుత్వం పైవిశ్వాసం కలగాలి" అని పేర్కొన్నారు. అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు తన దగ్గరకు వచ్చి, తమ వెంట ఉన్న వారికి ఏం చేయలేకపోతున్నామని చెప్పు న్నారని.. అందులో భాగంగానే అర్హత ప్రకారం రూ. 50 వేల నుంచి రూ. 4 లక్షల వరకు స్వయం ఉపాధి కింద నిధులు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. జూన్ 2న లబ్ధిదారులను ప్రకటించబోతున్నట్టు చెప్పారు.

# వరంగల్ లో బయటపడ్డ దారుణం

## మైనర్లకు గంజాయి ఇచ్చి వ్యభిచారం..!




వరంగల్ నగరంలో మైనర్ బాలికలను వ్యభిచార రొంపి లోకి దింపుతున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వ్యభిచార ముఠాను నిర్వహిస్తున్న కీలక నిందితురాలు ముస్కు లతను అదుపులోకి తీసుకున్నారు. మైనర్లతో వ్యభిచారం చేయిస్తే ఎక్కువ డబ్బులు వస్తాయని మైనర్ సెక్స్ రాకెట్ ఏర్పాటు చేసేందుకు ఓ యువతితో ప్లాన్ వేసిన ముఠా. తన ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ సహాయంతో ఓ మైనర్ బాలికను ట్రాప్ చేసిన యువతి తన లవర్ తో కలిసి మైనర్ బాలికకు మద్యం, గంజాయికి అలవాటు చేసింది. అంతే కాకుండా మైనర్ బాలికను నర్సంపేట తీసుకెళ్ళి గంజాయి తాగించి అత్యాచారానికి కూడా పాల్పడ్డారు. మార్చి 11న జరిగిన ఈ పాశవిక ఘటనను సీరియస్ గా తీసుకున్న వరంగల్ పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి.. మార్చి 11వ తేదీ వరంగల్ లోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక మైనర్ బాలిక మిస్సింగ్ కి సంబంధించి ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు పోలీసులు. దర్యాప్తు చేసిన పోలీసులు కిడ్నాప్ కు గురైన మైనర్ బాలిక ని ములుగు క్రాస్ దగ్గర గుర్తించారు. తదుపరి బాలికని విచారించగా తనను కొంతమంది కిడ్నాప్ చేసి గంజాయి తాగించి ఆపైన అత్యాచారం చేసారని తెలిపింది. బాలిక ఇచ్చిన సమాచారం మేరకు ఈ కేసును సీరియస్ గా తీసుకున్న పోలీసులు.. మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందుతుల కోసం గాలించారు. ఈ క్రమంలో దామెర మండలానికి చెందిన పడుపు వృత్తి చేసే మస్కు లతను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. లతతో పాటు తన దగ్గర ఉన్న మరో మైనర్ నిందితురాలిని కూడా అదుపులోకి తీసుకున్నారు. మైనర్ నిందితురాలు సాయంతో లత బాలికను కిడ్నాప్ చేసినట్లు గుర్తించామని తెలిపారు పోలీసులు. బాధిత బాలికతో ఇంస్టాగ్రామ్ ద్వారా పరిచయం పెంచుకొని ఈ ఘాతుకానికి పాల్పడ్డట్టు పోలీసుల విచారణలో తెలిపింది. ఈ కిడ్నాప్ ప్లాన్ లో మైనర్ నిందితురాలి లవర్ హస్తం కూడా ఉందని గుర్తించారు పోలీసులు. మైనర్ నిందితురాలు లవర్ అబ్దుల్ అఫ్నాన్ సాయంతో మైనర్ బాలికకు మందు, గంజాయి అలవాటు చేసి తమ ట్రాప్ లో పడేలా చేశారని తెలిపారు పోలీసులు. ఆ తర్వాత స్నేహితులతో కలిసి అత్యాచారానికి పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. అత్యాచారం చేసే సమయంలో వీడియో రికార్డ్ చేసారని.. ఈ ఘటన గురించి ఎవరికైనా చెప్తే.. వీడియోలు బయట పెడతామని బెదిరించినట్లు తెలిపింది బాలిక. బాలిక ఇచ్చిన సమాచారం మేరకు ముఠాలో కీలక నిందితురాలు లత, నవ్యతో పాటు అబ్దుల్ అఫ్నాన్, శైలాని బాబా, మొహమ్మద్ అల్తాఫ్, మీర్జా ఫైజ్ బేగ్ లను అరెస్టు చేసిన పోలీసులు ప్రధాన నిందుతురాలు ముస్కు లత ఇంటి వద్ద 4300 కండోమ్ పాకెట్స్ తో పాటు రూ. 7వేల 500 నగదు స్వాధీనం చేసుకున్నారు. అంతే కాకుండా ఒక బ్రేజా కారు, 4 మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు పోలీసులు.



మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## ముత్తారం గ్రామ వాట్సప్ గ్రూపులో

### పోస్టులపై ఇరు వర్గాలకు కౌన్సిలింగ్



శంకరపట్నం:మార్చి 18(మనవార్త ప్రతినిధి) శంకరపట్నం మండల పరిషత్ సమావేశం మందిరంలో ముత్తారం గ్రామానికి చెందిన గ్రామ వాట్సప్ గ్రూపులో వివాదాస్పద పోస్టులు పెట్టిన సంఘటనపై ఇరు వర్గాలకు అధికారులు కౌన్సిల్ నిర్వహించారు. శంకరపట్నం మండలం ముత్తారం గ్రామంలో అంబేద్కర్,శివాజీ విగ్రహం ఏర్పాటుపై దళితులు బీసీ వర్గాలకు చెందిన యువకుల మధ్య వాట్సప్ గ్రూపులో పోస్టులు పెట్టుకున్నారు. ఈ పోస్టులు కించపరిచే విధంగా ఉన్నయంటూ దళిత సామాజిక వర్గానికి చెందిన కొందరు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఇరు వర్గాలపై కౌన్సిలింగ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం శంకరపట్నం మండల పరిషత్ సమావేశంలో హుజురాబాద్ రూరల్ సీఐ వెంకట్ తహసిల్దార్ భాస్కర్, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్,ఎంపీఓ ప్రభాకర్,ఎస్సై రవి లు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇరు వర్గాలకు చెందిన నలుగురి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం హుజురాబాద్ రూరల్ సీఐ మాట్లాడుతూ.. గ్రామంలో శాంతియుతంగా విగ్రహాలు ఏర్పాటు చేసుకుంటే తమకభ్యంతరం లేదని స్పష్టం చేశారు. వివాదాస్పదంగా మారితే మాత్రం ఇరు వర్గాలను బైండోవర్ చేస్తామన్నారు. ఇరు వర్గాలకు చెందిన పెద్దమనుషులు శాంతియుతంగా చర్చలు జరుపుకోవాలని సూచించారు. ఈనెల23 న సమావేశం ఏర్పాటు చేసుకుంటామని ఇరు వర్గాలు అధికారులకు వివరించారు.



# యూనియన్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి



**–రమేష్ మేడి ఎస్సీఎస్టీ విద్యుత్తు ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి...**

**జహీరాబాద్, మార్చి 18 (మన వార్తా):** ఎస్సీఎస్టీ విద్యుత్తు ఉద్యోగుల యూనియన్ కార్యక్రమాల్లో సంఘం సభ్యులు చురుకుగా పాల్గొనాలని ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ సెక్రటరీ జనరల్ (ప్రధాన కార్యదర్శి) రమేష్ మేడి పిలుపునిచ్చారు. సోమవారం జహీరాబాద్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘంతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఎస్సీఎస్టీ యూనియన్ జిల్లా అధ్యక్షులు సుధాకర్ ఏఏఓ ను పరామర్శించారు. ఎస్సీ ఎస్టీ యూనియన్ కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని రమేష్ మేడి అన్నారు. ఈ కార్యక్రమంలో రాహుల్ (సబ్ ఇంజనీర్) డివిజన్ అధ్యక్షులు, సాయినాథ్ (సబ్ ఇంజనీర్) కార్యదర్శి, మొగులప్ప (ఆర్టిజన్) వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రవీణ్ కుమార్ (సబ్ ఇంజనీర్) అడిషనల్ సెక్రటరీ, రాములు (జేఏఓ) ట్రెజరర్, కిరణ్ (ఏఎల్ఎం) ఉపాధ్యక్షులు, సంగమేష్ (ఎల్ఎం) మాజీ అధ్యక్షులు, ఏఎల్ఎంలు, జేఎల్ఎంలు, ఆర్టిజన్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ 7వ రోజు దీక్షను ప్రారంభించిన బండీమోహన్



**జహీరాబాద్, మార్చి 18 (మన వార్తా):** జహీరాబాద్ తహసీల్దార్ కార్యాలయం ముందు కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలో కూర్చున్న వారికి బిఆర్ఎస్ పార్టీ ఎస్సి సెల్ జహీరాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు బండి మోహన పూలమాల వేసి 7వ రోజు దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి మోహన మాట్లడుతూ తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకారం భర్తీ చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగాలన్నీ ఎస్సీ వర్గీకరణ ప్రకారమే నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తే మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. మాదిగలను సుప్రీంకోర్టు గుర్తించి తీర్పు చెప్పిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మాదిగలకు తగిన న్యాయం చేసే విధంగా ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమల్లోకి తేవాలని అన్నారు. మంత్రివర్గ విస్తరణలో మాదిలకు రెండు మంత్రి పదవులుహొఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఉల్లాస్ మాదిగ, రవికుమార్, అబ్రహం మాదిగ, పూర్మి పద్మారావు, రాయికోటి నర్సిములు, కర్నె రాజు, దయానంద్, పవన్ కుమార్, మద్రి రాజు, ధనరాజ్, రాజు, ప్రేమరాజ్, సుకుమార్, కిట్టు, శ్రీనివాస్, సురేష్, పక్షిరాజు మాదిగ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వీ నాయకుల అరెస్టు



**జహీరాబాద్, మార్చి 18 (మన వార్తా):** బిఆర్ఎస్వీ జహీరాబాద్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థుల నిరసన కార్యక్రమాలను రద్దు చేసే ప్రతిపాదనను నిలిపివేయాలని అసెంబ్లీ ముట్టడికి బయలు దేరిన రాకేష్, ఓంకార్ బిఆర్ఎస్వీ నాయకులను జహీరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. అర్థరాత్రి అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని, ఇది అప్రజాస్వామికమని, పోలీసుల తీరును బిఆర్ఎస్వీ నాయకులు ఖండించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమాలకు పురిటిగడ్డ అని, అక్కడి ఉద్యమాలతో ఎన్నో ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యాయని అన్నారు.

# లక్ష్మీ నరసింహుడి దర్శనానికి దిగి వచ్చిన విశ్వసుందరి




**–స్వామి వారి ఫోటో ప్రసాదాన్ని అందజేసిన ఈవో భాస్కరరావు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి** చక్రవర్తులు, రాష్ట్రపతులు, రాజాదిరాజులు, ప్రధానులు దర్శించుకున్న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకునేందుకు ఈసారి విశ్వసుందరి తరలివచ్చింది. మిస్ యూనివర్స్ విక్టోరియా క్లైర్ థెయిల్విగ్ మంగళవారం రోజు ఉదయం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగద్రాక్షకుడు..జగన్మోహనుడైన నరసింహుడి దివ్య సౌందర్య ఆరాధనకు తరలివచ్చిన అందాల సుందరి మిస్ యూనివర్స్ విక్టోరియా క్లైర్ థెయిల్విగ్ కు ఆలయ ఈవో భాస్కరరావు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చక బృందం వేద ఆశీర్వచనంతో పాటు శ్రీవారి ఫోటో ప్రసాదాన్ని అందజేశారు. భాలతీయత ఉట్టిపడేలా ముచ్చటగా చీరకట్టులో యాదాద్రి లక్ష్మీ నరసింహుడి సన్నిధికి వచ్చిన విదేశీ వనిత మిస్ యూనివర్స్ విక్టోరియా క్లైర్ థెయిల్విగ్ ను చూసేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఆసక్తి చూపారు. భారతీయ సనాతన ధర్మం, ధర్మికత వైభవానికి ఇలాంటి ఘటనలు నిదర్శనంగా నిలుస్తాయని, విక్టోరియా క్లైర్ థెయిల్విగ్ రాకను స్వాగతించారు. దర్శనానంతరం మిస్ యూనివర్స్ విక్టోరియా క్లైర్ థెయిల్విగ్ అద్భుత శిలకలతో నిర్మితమైన ఆలయ విశిష్టత, ఆలయ సాంప్రదాయాలు తదితర వివరాలను ఈవోను అడిగి ఆసక్తికరంగా తెలుసుకున్నారు. ఆలయ సుదర్శన అనిర్వచనీయ దివ్య అనుభూతినిచ్చిందని పేర్కొన్నారు. మారియా విక్టోరియా క్లైర్ థెయిల్విగ్ డెన్మార్క్ కు చెందిన మోడల్. ఆమె 2024లో మెక్సికో సిటీలో జరిగిన 23వ మిస్ యూనివర్స్ పోటీలో విజయం సాధించింది. డెన్మార్క్ కు చెందిన మహిళా మిస్ యూనివర్స్ పోటీలో గెలవడం ఇదే తొలిసారి. ఈ పోటీలో ప్రపంచవ్యాప్తంగా 125 మంది పోటీదారులు పాల్గొన్నారని విక్టోరియా తెలిపారు.



## బీసీ రిజర్వేషన్ అసెంబ్లీలో ప్రవేశపెట్టడం గొప్ప విషయం పట్టణ

# కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్



**వేములవాడ మార్చి 19 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** బీసీ రిజర్వేషన్లు పెంచడం పట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో బిల్లు పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వేములవాడపట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం, మంత్రుల మరియు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 22 శాతం రిజర్వేషన్ ఉన్న దాన్ని 42 శాతం పెంచడం జరిగిందని అన్నారు.. అలాగే కేంద్రం కూడా బీసీ రిజర్వేషన్ కు మద్దతు తెలుపలనీ కోరారు. అలాగే దీనికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు , ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పట్టణ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ సాగర వెంకటస్వామి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ నాయకులు కూరగాయల కొమురయ్య, బింగి మహేష్, ఇప్పపులా అజయ్ అన్నారం శ్రీనివాస్, పుల్కం రాజు, నాగుల రాము, వస్తాది కృష్ణ, కోలకాని రాజు, కొక్కుల రాజు తదితరులు ఉన్నారు.

## ఆశాస్త్రీయంగా తెలంగాణ శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టం చేయడాన్ని

# న్యాయపరంగా ఎదుర్కొంటాం: పూల రవీందర్



**–భద్రాద్రి కొత్తగూడెం మాల మహానాడు జిల్లా అధ్యక్షులు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 18 ( మన వార్తా ప్రతినిధి)** తెలంగాణ శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును మాలల మీద విషం కక్కుతూ అన్ని రాజకీయ పార్టీలు దుర్బుద్ధితో ఆశాశ్రీయంగా,ఎంపరికల్ డేటాను పరిగణలోనికి తీసుకోకుండా, ప్రస్తుతం జనాభా లెక్కలు ఆధారం చేసుకోకుండా, కనీసం సొంత పార్టీ ఎమ్మెల్యేలు కూడా ఏకసభ్య కమిషన్ షమీము అక్తర్ గారి రిపోర్టు బట్ట బయలు చేయకుండా అంతా లోపాయి కార ఒప్పందంగా ఎస్సీ వర్గీకరణ బిల్లును తెలంగాణ శాసనసభలో చట్టం చేయడాన్ని న్యాయపరంగా ఎదుర్కొంటామని, మాల సామాజిక వర్గం ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదని భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి ముందుంది ముసళ్ళ పండగ కాంగ్రెస్ పార్టీ పతనమే ధ్యేయంగా మాలల భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని, ఈరోజు అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆ శాస్త్రీయంగా చట్టం చేయడాన్ని నిరసిస్తూ పై విధంగా స్పందించడం జరిగింది.

# దేశానికి తెలంగాణ ఒక రోల్డ్ మాడల్....



**–భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కుల గణన చేసి అసెంబ్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టడాని పట్టి చూస్తే సిఎంకు తెలంగాణ అభివృద్ధి పట్ల ఎంత చిత్త శుద్ధి ఉందో అర్థమవుతుంది. ఒక మాట ఇస్తే ముఖ్యమంత్రి మా పార్టీ మంత్రులు మా ప్రభుత్వం పట్టుదలతో పని చేస్తుంది. భారత దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణలో కుల గణన చేశారు. గతంలో జన గణన చేశారు కానీ , కుల గణన కాలేదు కుల గణనను శాస్త్రీయ పద్ధతులు చేసి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టారు. డబుల్ ఇంజన్ సర్కార్ అని చెబుతూనే దేశ వ్యాప్తంగా డబ్బులు ఇంజన్ సర్కారు వస్తేనే భారత దేశం బాగుపడు తుందంటున్నారు. కానీ నేడు మహారాష్ట్రలో చూస్తే కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం అభివృద్ధి వైపు చూడకుండా ఔరంగ జేబు టుబ్ ను తీద్దామా క్రిమినల్ రైడ్స్ చేద్దామా అనే ఆలోచన తోటి ముందుకు పోతున్నటువంటిది ఈ డబ్బులు ఇంజన్ సర్కార్. రాష్ట్ర ఆర్థిక పరిస్థితు బాగా లేనందువల్ల ముఖ్యమంత్రి 30 , 40 సార్లు కేంద్ర మంత్రులను కలవడానికి పోయాడు అంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బాగుపరచడానికి తెలంగాణ ప్రజలు గమనించాలి. పక్క రాష్ట్రంలో పథకాలను అమలు చేయలేక చేతులెత్తేస్తూ క్రిమినల్ రైడ్స్ తీసుకొస్తున్నారు..కానీ తెలంగాణలో పట్టుదలతో 42 శాతం రిజర్వేషన్ సాధించుకునే దిశగా అసెంబ్లీలో ఆమోదింప జేసారు. తెలంగాణలోని ఎనిమిది మంది బిజెపి ఎంపీలు ప్రధాన మంత్రి అపాయింట్మెంట్ తీసుకుని అసెంబ్లీలో 42 శాతం ఆమోదం పొందిన ఈ బిల్లును పార్లమెంట్లో 2/3 వంతు ఆమోదింప చేయడానికి కృషి చేయాలన్నారు.తెలంగాణను ఆదర్శంగా తీసుకొని దేశవ్యాప్తంగా బిసి రిజర్వేషన్లను ఎస్సీ , ఎస్టీ సబ్ ప్లాన్ ఏబిసిడి ప్లాన్లను కూడా అమలు చేయాలని కోరుతున్నాం. ఇదే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా బడుగు బలహీన వర్గాల కోసం కొట్లాడుతూ వారిపై అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

# ఆదర్శ పాఠశాలలో ఘనంగా తెలుగు భాష సంబరాలు



**–టీచర్ నరేందర్ సేవలు అభినందనీయం దుర్గా ప్రసాద్..**

**గజ్వేల్ మార్చు 18(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్, తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ అధ్వర్యంలో మంగళవారం నాడు తెలుగు భాష సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మోడల్ స్కూల్స్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ సర్ పాల్గొన్నారు. పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్, కిచెన్ షెడ్, స్పోర్ట్స్ గ్రౌండ్ మొదలగు వాటిని పరిశీలించి చాలా బాగున్నాయని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 6,7,8 తరగతులకు పద్యపఠన పోటీలు, బుర్రకథ పోటీలు, ధారాళంగా చదివే పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు..తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ సుమారు 7 వేల రూపాయల విలువైన మెమొంటోలు,పరీక్ష ప్యాడ్స్, వాటర్ బాటిల్స్, 300 మంది పిల్లలకు కన్సోలేషన్ బహుమతులను డిప్యూటీ డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందచేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను, సృజనాత్మకతను ప్రదర్శించి, తెలుగు భాష పట్ల ఉన్న ఆసక్తిని అభినందించారు. పద్యపఠన విభాగంలో 50 పద్యాలు, బుర్రకథ ప్రదర్శన, ధారాళంగా చదివే పోటీల్లో ఒక నిమిషానికి 50 నుండి 150 పదాల వరకు చదివారని అభినందించారు,విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ పోటీలు నిర్వహించి విజేతలకు,విద్యార్థులందరికీ బహుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు నరేందర్ ను అభినందిస్తూ , పిల్లల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నందుకు ప్రశంసించారు.తెలుగు భాష అభివృద్ధి కోసం మనందరం కృషి చేయాలని,తెలుగు భాష అమ్మ భాష అని, మాతృ భాషలో ఉన్న గొప్పతనం అందరూ తెల్సుకోవాలి అని అన్నారు,తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ మాట్లాడుతూ.ముందుగా మాకు పూర్తిగా ప్రోత్సాహం అందిస్తూ, మా వెన్నంటి ఉండి, నిరంతరం విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ కు ధన్యవాదములు తెలిపారు.పిల్లలందరూ చాలా ఉత్సాహంగా అన్నీ పోటీలలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అన్నారు,విద్యార్థులు అందరూ ఒకరితో ఒకరు పోటిపడి నేర్చుకున్నారని, ఈ పోటీల వల్ల చాలా మంది పిల్లల్లో చదవాలనే ప్రేరణ, కొత్త విషయాలను అభ్యసించాలనే ఉత్సాహం, పద్యాలు అభ్యసించాలనే కోరిక కలిగింది.అని తెలిపారు.పిల్లలలో ఈ విధమైన పోటీతత్వం పెరగడం అనేది.తెలుగు భాష ఉపాధ్యాయుడుగా నాకు ఎంతో సంతోషదాయకం అని అన్నారు, ఈ కార్యక్రమంలో ఇంఛార్జి శివ ప్రకాష్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 2024-25 వరి ధాన్యం కొనుగోలుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలి

**అధికారులను ఆదేశించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి..**



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి**

2024-2025 రబి (యాసంగి) ఏసీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కు సంబంధించి ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారులు , హార్వెస్టింగ్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో రబి 2024- 25 (యాసంగి ) సీజన్ లో సుమారు 4.50 లక్షల మెట్రిక్ ధాన్యం రానున్న%శీ%దున , పంట పొలాల వద్ద దశలవారీగా నియంత్రణకు సంబంధిత అధికారులందరూ ముందస్తు చర్యలు చేపట్టాలని , జిల్లాలోని మార్కెట్ యార్డులలో స్థలం ఉన్నందున మరియు కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం పోయడానికి తక్కువ స్థలం ఉండడం వలన కోతలను దశలవారీగా చేపడితే కొనుగోలు కేంద్రాలకు ధాన్యం దశలవారీగా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. దానికిగాను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో హార్వెస్టర్ యాజమాన్యాలపై కొంత మేరకు నియంత్రణ ఉండాలన్నారు.వరి పంటను చేతికి అందకముందే కోయడం ద్వారా , తాలు శాతం ఎక్కువగా వస్తుందని పచ్చి పంటను కోయడం నేరంగా పరిగణించబడుతుందని , దాని కొరకు హార్వెస్టర్ యజమానులు తగు చర్యలు తీసుకొని కేవలం పూర్తిగా ఎండిన పంటను మాత్రమే కోతలు చేపట్టాలన్నారు. హార్వెస్టర్ మిషిన్లు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 18 - 25 ఆర్ , పి. ఎం వద్ద నడిస్తే మరియు బెల్టును టైట్ చేసి సరియైన గేర్ లో నడిపితే కొంతమేరకు తాలును నివారించవచ్చని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఏఈవోలు , ఏవోలు వరి కోతలను నియంత్రించాలని కోరారు. క్రాప్ బుకింగ్ డేటా ఆధారంగా ఏ పంట ఎన్ని రోజులకు కోత దశకు వస్తుందో వ్యవసాయ శాఖ అధికారులకు పూర్తి అవగాహన ఉన్నందున దానికి తగినట్లుగా కోతలను నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ , జిల్లా రవాణా అధికారి సాయికృష్ణ , పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరికృష్ణ , జిల్లా పౌరసరఫరాల అధికారి వనజాత , జిల్లా సహకార అధికారి శ్రీధర్ , జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత , ఏ.ఈ.ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకం




**ఇల్లంతకుంట మార్చి 18 (మనవార్త ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ,ఏకగ్రీవంగా తీర్మానం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మండల కాంగ్రెస్ పార్టీ తరఫున మరియు ఇల్లంతకుంట మండల బిసి కుల సంఘాల నాయకుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మాజీ ఎంపీపీ బీసీ సంఘాల రాష్ట్ర నాయకులు గుడిసె ఐలయ్య తెలిపారు.ఇల్లంతకుంట మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ బీసీ ముఖ్య నేతల సమక్షంలో పత్రికా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ లేని విధంగా మొట్టమొదటిసారిగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ తీర్మానం చేయడం,ఒక చారిత్రాక ఘట్టమని ఆయన కొనియాడారు.బీసీలందరూ సంఘటితంగా ఉండి ఉద్యమించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు ఆరు గ్యారెంటీలలో భాగంగా,సభలో బీసీ రిజర్వేషన్లు ఖచ్చితంగా అధికారంలోకి వస్తే చేపట్టుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన విధంగానే మాట ఇచ్చి మడమ తప్పకుండా నెరవేర్చినందుకు రేవంత్ రెడ్డి అదేవిధంగా,బీసీ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీల గొంతుక మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ అదేవిధంగా మానకొండూర్ శాసనసభ్యుడు ఆరోగ్య ప్రదాత డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ రానున్న రోజుల్లో స్థానిక సంస్థల్లో బీసీలకు పెద్ద ఎత్తున స్థానం కల్పించి పూర్తిస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుని రాష్ట్రంలో బీసీలకు ఇచ్చిన అవకాశాన్ని నిలబెట్టుకుంటామని ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో బీసిమహాసభ జిల్లాఅధ్యక్షుడు కునబోయిన బాలరాజు,తీగల పుష్పలత నాగయ్య గౌడ్ ,ఒగ్గు రమేష్,కాతమల్లేశం,గొడుగు నరసయ్య ,ముత్యం అమర్,యాస తిరుపతి,జంగిటి కొమురయ్య,గుండా వెంకన్న,గంగధర కిష్టయ్య,బత్తిని నారాయణ,దోమ్మాటి సంతోష్,సారా నారాయణ,రాములు,పర్శరాం,మల్లేశం, పర్సుఅయిలయ్య,వోల్లాల రమేష్, కిసరి కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు స్కామ్ లో ఇద్దరు వ్యక్తులు అరెస్టు....

**ఇల్లంతకుంట మార్చి 18 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల దుర్వినియోగానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై శ్రీకాంత్ గౌడ్ సోమవారం రోజున వివరాలు తెలిపారు.వివరాల ప్రకారం రెండు నెలల క్రితం ఇల్లంతకుంట మండలానికి చెందిన సిఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్దిదారులకు మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ నుండి ఇల్లంతకుంట కు చెందిన వినయ్ ద్వారా పంపించగ రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన అంతగిరి శ్రీనివాస్ అనే వ్యక్తి కె.రవి అనే లబ్దిదారుని పేరు మీద చెక్కు రాగ ఒక చెక్కు అతనికి రావాల్సింది తీసుకొని అతనికి సంబంధించింది కానిది 60వేల రూపాయల విలువ కలది అతని పేరు కలిగి ఉండడం తో శ్రీనివాస్ నాకు తెలిసిన వ్యక్తి అని వినయ్ దగ్గరి నుండి తీసుకొని వెళ్లి రహీంఖాన్ పేట గ్రామానికే చెందిన కె.రవి అకౌంట్ లో నీకు కొన్ని డబ్బులు ఇస్తా అని చెప్పి ఇద్దరు కలిసి అకౌంట్ లో చెక్కు వేసుకొని డబ్బులు డ్రా చెయ్యడం జరిగింది.ఆ వచ్చిన మొత్తం నుండి రవి 20 వేల రూపాయలు తీసుకొని మిగతా 40వేల రూపాయలు శ్రీనివాస్ తీసుకోవడం జరిగింది.ఇట్టి విషయం పై మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ పిఏ అయిన డోలి సాయికృష్ణ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సోమవారం రోజున ఇద్దరినీ పట్టుకొని విచారించగా ఇరువురు నేరం ఒప్పుకోగా,రవి నుండి 20,వేల రూపాయలు శ్రీనివాస్ నుండి 40వేల రూపాయలునగదు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలియజేశారు.

## సమస్యల పరిష్కారమే ధ్యేయంగా శ్రీరామ్ నగర్ కాలనీలో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, మార్చ్ 18 (మన వార్త ప్రతినిధి)** ఫుడ్ స్టాల్స్, పిజి హాస్టల్స్ లలో ఏ ఎం హెచ్ ఓ తో కలిసి ఆకస్మిక తనిఖీలు చేసిన కార్పొరేటర్. శేరిలింగంపల్లి డివిజన్ లోగల శ్రీరామ్ నగర్ బీ బ్లాక్, సీ బ్లాక్ లో నెలకొన్న సమస్యలను తెలుసుకుని పరిక్షరించేందుకు కాలనీలో ఏ ఎం హెచ్ ఓ శ్రీకాంత్ రెడ్డి , జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, వాటర్ వర్క్స్ మేనేజర్ సందీప్ రెడ్డి, తదితర జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి పాదయాత్ర చేపట్టామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ముఖ్యంగా కాలనీలో రహదారులపై నీరు నిలువకుండా సరైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి మిగిలి ఉన్న రోడ్డు నిర్మాణం చేయాలని, కాలనీలో ఎత్తైన ప్రాంతాలకు మంచీనీరు లోప్రెషర్ సమస్య ఉందని, వంగిపోయిన విద్యుత్ స్తంభాలను ఆధునీకరించాలని వీధి దీపాల ఏర్పాటు రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తరలించి కంచే ఏర్పాటు చేయడం, పారిశుధ్య నిర్వహణ వంటి సమస్యలు కార్పొరేటర్ దృష్టికి కాలనీవాసులు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అన్ని విభాగాల అధికారులతో చర్చించి సమస్యలను వెంటనే పరిక్షరించాలని అదేశించారు. కాలనీలలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిక్షరిస్తానని తెలిపారు. కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిక్షరం కోసమే కాలనీల్లో పాదయాత్ర చేస్తున్నానని తెలిపారు. అనంతరం స్థానికంగా ఉన్న పిజి హాస్టల్స్, సూపర్ మార్కెట్స్, రెస్టారెంట్స్ లను ఏ ఎం హెచ్ ఓ శ్రీకాంత్ రెడ్డి తో, జిహెచ్ఎంసీ సంబంధిత వివిధ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేశారు. హైజినిక్ మరియు పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ నగర్ బీ బ్లాక్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్ రావు, సెక్రటరీ క్రాంతి కుమార్, గోపాల్ యాదవ్, సీ బ్లాక్ జనరల్ సెక్రటరీ రాజేందర్ గుప్తా, జైపాల్ రెడ్డి, పివిఎన్ చారీ, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ శివ కుమార్, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

**-అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఇందిరమ్మ ఇండ్లకు సంబదించిన లబ్ధిదారుల నిర్మాణాల పనుల ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మంగళవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలకు , మున్సిపల్ కమిషనర్లకు , యమ్ పి ఓ ల తో ఇందిరమ్మ ఇండ్లు , త్రాగు నీరు , పన్ను వసూళ్లు , ఎల్అర్ఎస్ , ల పై అదనపు కలెక్టర్ వీరారెడ్డి లతో కలసి మండలాల వారిగా సమీక్షించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లడుతూ ఎంపికైన ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి %ూా-1 , ూా-2 , ూా%-3 జాబితాలోని కుటుంబ వివరాలను పరిశీలించాలన్నారు. అర్హులైన నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించే విధంగా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలని , అర్హులైన వారందరూ గడువులోగా తమ ప్లాట్లు రేగులరెట్కజ్ చేసుకోవాలన్నారు. ఈ నెల 31లోపు ఎల్ఆర్ఎస్ రాయితీని దరఖాస్తుదారులు వినియోగించు కొని లబ్ధి పొందాలని తెలిపారు.జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో సమగ్రంగా గ్రామాలలో పరిశీలన చేయాలని సూచించారు. అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలన్నారు. ఆయా గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితిని నిరంతరం సమీక్షించాలని అన్నారు. చేతి పంపులు , బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు జరిపించాలని , అవసరమైన చోట ముందస్తు మంచి నీటి బోర్ వేల్ ను , హైర్ బోర్ వేల్ ను ముందుగానే గుర్తించాలి. ముందు ముందు ఎండలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి తగు ఏర్పాట్లు చేసుకోవాలి తెలిపారు. టాక్స్ కలెక్షన్ ఖచ్చితంగా వసూల్ చేయాలి వసూల్ చేసిన టాక్స్ రికాన్సిలేషన్ చేసి బ్యాంకు లో జమ చేయాలి. లేనిచో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రెవిన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గ్రామాలలో ఎంపికైన ఇండ్లకు మార్కింగ్ ను వేగవంతంగా పూర్తి చేయాలని , ఎంపికైన గ్రామ పంచాయతి సెక్రెటరీలను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక త్వరగా పూర్తి చేయాలన్నారు. మిగిలిన అన్ని గ్రామాలలోని సంబంధించిన ఇండ్ల వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి నివేదిక సమర్పించాలని ఎంపీడీవోలకు , మున్సిపల్ కమిషనర్లకు , మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈఓ శోభారాణి , రెవిన్యూ డివిజనల్ అధికారులు కృష్ణారెడ్డి , శేఖర్ రెడ్డి డి.ఆర్.డి.వో నాగిరెడ్డి , హౌసింగ్ పీడీ విజయసింగ్ , హౌసింగ్ డివై ఈఈలు టి. నాగేశ్వర రావు , ఎం. శ్రీ రాములు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సిఎంకు గొంగడి కప్పి కృతజ్ఞతలు తెలిపిన ప్రభుత్వ విప్...

**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య..**



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి**

బీసీ కులగణన పూర్తి చేసి బిల్లును ఆమోదించడంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య. యావత్ తెలంగాణ బీసీ ప్రజల తరఫున గొంగడి కప్పి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పకడ్బందీ గా కుల గణన పూర్తి చేశారు..బీసీ జనాభా లెక్క పక్కాగా తేల్చి విద్య , ఉద్యోగ , స్థానిక సంస్థల్లో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఆ కోటాకు చట్టబద్ధత కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర శాసన సభలో బిల్లును ఆమోదించిన నేపథ్యంలో మీడియా సమావేశం అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని , మంత్రి పొన్నం ప్రభాకర్ ని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య గొంగడి కప్పి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బీసీ సంఘాల నాయకులు , బీసీ ప్రముఖులను , మేధావులను పలువురిని కలిసి ధన్యవాదాలు తెలిపారు.

## వేతనాలు రాక కొట్టుమిట్టాడుతున్న ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు



**ఇల్లంతకుంట మార్చి 18 (మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని 3నెలలుగా వేతనాలు రాక కుటుంబాలను పోషించలేక ఈఎంఐలు చెల్లించలేక పిల్లల ఫీజులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతూ కొట్టుమిట్టాడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తం చేశారు. 20సంవత్సరాలుగా పనిచేస్తున్న పట్టించుకోని ప్రభుత్వాలు ఇప్పటికైనా మమ్మల్ని.ఆదరించి అసెంబ్లీలో చర్చించి ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు మేనిపేస్ట్ లో పెట్టిన విధంగా పే స్కెల్ ప్రకటించి మాపై దయ చూపి ఇప్పటికైనా ప్రతినెల మా యొక్క జీతాలు వేతనాలను ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రతినెలా ఒకటో తారీకు నాడు వేతనాలు వచ్చేవిధంగా చూడాలని సోమవారం రోజున ఎంపీడీవో శశికళ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ అధ్యక్షులు చంద్రశేఖర్ ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద రాజు మరియు మండల అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన దీక్షలు



**గంభీరావుపేట మార్చి 18(మన వార్త ప్రతినిధి)**

గంభీరావుపేట మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు గంభీరావుపేట మండలంలోని అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఏబిసిడి వర్గీకరణ పై చేస్తున్నటువంటి నిర్లక్ష్య ధోరణికి నిరసనగా, నిరసన దీక్షలు చేస్తున్నామని, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని ఆమోదించే వరకు ఎటువంటి ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టవద్దని, నిరసన దీక్ష ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామని, ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. అదేవిధంగా భారత అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పుకు తగినహో హోన్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోహో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బరుకుటంతిరుపతి, ప్రధాన కార్యదర్శి శనిగరపు నరేష్, ఇరిగి పరశురాములు, పట్టణ ఉపాధ్యక్షులు ఇరిగి ప్రవీణ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇరిగి భాను, కొత్తపెల్లి ప్రవీణ్, బర్కుటం దేవేందర్,హో తో పాటు పలు గ్రామాలకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట మండల కేంద్రము లో కాంగ్రెస్ సంబరాలు



**గంభీరావుపేట మార్చి 18 మనవార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యండి హమీద్ ఆదేశాల మేరకు ఇ రోజు గంభీరావుపేట మండల కేంద్రము లో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి టాపాసులు పేల్చి స్వీట్లు పంచుకుని ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా భారత దేశ భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రలో ఇచ్చిన వాగ్దానాన్ని పూర్తిచేస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మన రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీ జనాభా కోసం 42% రిజర్వేషన్లు కల్పించిన సందర్భంగా సంతోషాన్ని వ్యక్తపరిచారు ఇట్టి కార్యక్రమంలో ఏఎంసి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి డైరెక్టర్లు జి రాజనర్స్ ఏ ప్రభాకర్ సోషల్ మీడియా శంకర్, ప్రసాద్ రావు పార్టీ సీనియర్ నాయకులు పిట్ల వెంకటి, ఇ పర్శరాములు, లక్ష్మీనారాయణ గౌడ్, జంగం రాజులు, కుడెల్లి ప్రవీణ్, రాజు రెడ్డి, అక్క పెల్లి బాలయ్య, బంగ్లా రాజు గౌడ్, పెద్దవిని మల్లయ్య,ఎ మహేష్, దెశెట్టి రాజశేఖర్, జి కుమార్, మహెందర్, లచ్చయ్య, లక్కం నాంపల్లి, బాబు, కే బాలయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దలింగాపూర్ 11/6 కాలువ నిర్మాణానికి సర్కార్ సమ్మతి



**-తీరనున్న సాగునీటి కష్టాలు..**

**-రూ.3.19 కోట్లు మంజూరుకు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ హామీ...**

**ఇల్లంతకుంట మార్చి 18 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో రైతుల సాగునీటి కష్టాలు ఇక తీరనున్నాయి. కాళేశ్వరం ప్యాకేజీ 11/6 కాలువ నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం సమ్మతించడమే ఇందుకు కారణం.పెద్దలింగపూర్ గ్రామ రైతుల సాగునీటి సమస్య తీర్చడానికి వెంటనే కాలువ నిర్మాణం చేపట్టాలని,ఇందుకు అసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం రాష్ట్ర సాగునీటి పారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి పెద్దలింగాపూర్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు,కాలువ నిర్మాణ ఆవశ్యకతతోపాటు గత ప్రభుత్వంలో చర్యల లేమిని మంత్రికి వివరించారు.సమస్యలు ఆసాంతం విన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ పెద్దలింగపూర్ లో సాగునీటి కాలవ నిర్మాణానికి భూమి కేటాయింపుతోపాటు కాలువ నిర్మాణం పూర్తి కోసం రూ.3.19 కోట్ల రూపాయలు మంజూరు ఆమోదం తెలిపారు.రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పెద్దలింగాపూర్ కాలువ నిర్మాణానికి నిధుల మంజూరుకు హామీ ఇచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు రైతులు ధన్యవాదాలు తెలిపారు.

## రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశమైన ఆర్డీవో ఎస్. రాజేశ్వర్



**వేములవాడ మార్చి 18 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఓటర్స్ నమోదు కార్యక్రమం గురించి మంగళవారం వేములవాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయం లో ,వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారిఎస్. రాజేశ్వర్ , నియోజకవర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఎస్.రాజేశ్వర్ ఆర్డీఓ మాట్లాడుతూ, కొత్త ఓటర్ నమోదు కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని, కొత్తగా ఓటరు నమోదు చేసుకొనువారు, తప్పుల సవరణ చేసుకొనేవారు, డబుల్ ఓటర్ నమోదు సవరణ చేసుకొనేవారు, స్థల మార్పిడి చేసుకొను వారు,చనిపోయిన వారి ఓటు తొలగింపుకు సంబంధించిన ఫామ్ -6, ఫామ్ -7,ఫామ్ -8 ఫారాలు ఉపయోగించాల్సి ఉంటుందని,ఆన్ లైన్ ద్వార నమోదు చేసుకోవచ్చునని ఆర్డీఓ అన్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారు తప్పని సరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని,ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డీఓ అన్నారు. ఇట్టి సమావేశమునకు వివిధ రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బీ.ఆర్.ఎస్, టిడిపి కి చెందిన నేతలు పొలాస నరేందర్, మైలారము రాము,చింతలకోటి రామస్వామి గౌడ్ లతో పాటుగా,వేములవాడ మండల తహశీల్దార్ ఎస్. మహేష్ కుమార్ ,ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ బూత్ ఎజెంట్ల నియామకం నిర్వహణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి



**-రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో వెల్లడించిన జిల్లా కలెక్టర్..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఓటరు జాబితా సవరణ , బూత్ స్థాయి ఎజెంట్ల నియామకం వంటి నిర్వహణ ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజు మినీ మీటింగ్ హాలులో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ , రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సూచనలను , అభిప్రాయాలను స్వీకరించడం జరిగింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భువనగిరి జిల్లాలోని భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి 257 పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయని , అందులో పురుషులు 1,09,820, మహిళలు 1,12,830 , ఇతరులు ఒక్కరు చొప్పున ఉన్నారని , అలాగే ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి 309 పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయని , అందులో పురుషులు 1,18,297 , స్త్రీలు 1,19,931 , ఇతరులు 20 చొప్పున ఉన్నారని , మొత్తం కలిపి 4,60,899 ఓటర్లు ఉన్నారన్నారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్ళి కొత్త ఓటర్లను పరిశీలించి నమోదు అయ్యేలా చూడాలన్నారు. చిరునామా మార్పు , తప్పుల సవరణ వంటి పనులు నిర్వహించడం జరుగుతుందని , ఒకే చిరునామా పై ఎక్కువ ఓట్లు వంటి అంశాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మరణించిన వారి ఓటర్ల వివరాలు తొలగింపు ఫారం 6 , 7 , 8 లలో వివరాలను క్షుణంగా నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి , చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారులు కృష్ణా రెడ్డి , శేఖర్ రెడ్డి , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు కన్న కలలు సాకారం చేయాలి



**-విద్యార్థులకు పలు సూచనలు చేసిన శ్రీనివాస్ గౌడ్..**

**శంకరపట్నం:మార్చి19(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

తల్లిదండ్రులు కన్న కలలు విద్యార్థులు సాకారం చేయాలని మాజీ జెడ్పిటిసి,టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శంకరపట్నం మండలం కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మంగళవారం మానకొండూర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండి షారుఖ్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు పెన్నులు,విద్యార్థులకు ఉపయోగపడే పలు వస్తువులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులు పదో తరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పదిలో సాధించిన మార్కులు ఉన్నత విద్యకు ఎంతో దోహదపడతాయన్నారు.విద్యార్థి దశలో పదో తరగతి తొలి మెట్టు అని,విద్యార్థులందరూ శ్రద్ధతో చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. అయోమయానికి లోను కాకుండా ధైర్యంగా పరీక్షలు వ్రాయాలని సూచించారు. పట్టుదలతో చదివితే విజయం మీ సొంతం అవుతుందని,విద్యార్థి దశలో మీరు చేస్తున్న కృషి మీ భవిష్యత్తును నిర్ణయిస్తుందని పేర్కొన్నారు.విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదివి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్,జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు సదానందం,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్,టౌన్ యూత్ ప్రెసిడెంట్ ప్రశాంత్, ఎన్ఎస్ యుఐ ప్రెసిడెంట్ ఎండి అయాన్,మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఆరిఫ్,నాయకులు హిస్సామోద్దీన్,అబిద్,రాజు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్క్ షాప్ పై విద్యార్థులకు అవగాహన



**గంభీరావుపేట మార్చి 18 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకురాలు అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీమతి వాణి మేడం గారి ఆధ్వర్యంలో, అండ్ సన్ ఎక్స్పిరియన్స్, ఇండస్ట్రియల్ ఎక్స్టెక్ట్ కొలపరేషన్ ఏం మై సన్, లేబరేటరీస్ బిక్నూర్ వారి సౌజన్యంతో, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్ అధ్యక్షతన రసాయన శాస్త్ర లేబరేటరీ వర్క్ షాప్ కార్యక్రమం అద్భుతంగా నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఈ వర్క్ షాప్ వల్ల రసాయన శాస్త్రానికి సంబంధించిన ఉద్యోగ అవకాశాలు పొందటమే కాకుండా రసాయన శాస్త్ర లాబరేటరీలపై మంచి అవగాహనాన్ని కల్పించుకోవచ్చు అని తెలియజేశారు.ఎం ఎస్ ఎన్ ఫార్మాసిటికల్ కంపెనీ హెచ్ఆర్. బ్రహ్మానంద రెడ్డి (లేబరేటరీ యూనిట్ 3) మాట్లాడుతూ,మా కంపెనీలో దాదాపుగా వందమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి అందులో 80% పురుషులకు 20% స్త్రీలకు ఉద్యోగాలకు అవకాశం ఇచ్చి, నెలకు . 17 వేల నుండి 20వేల వరకు నెల జీతం ఇవ్వడం జరుగుతుందని, ఇట్టి అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమానికి డాక్టర్. జె.శ్రావణ్ కుమార్,డాక్టర్. ఆదివిష్ణువు , సుచరణ్ భార్గవి, శైలజ, దీపిక తదితర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటుతో యాదగిరిగుట్టకు పూర్వ వైభవం....




**-ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్ట ఆలయానికి ట్రస్టు బోర్డు ఏర్పాటు కోసం దేవాదాయ శాఖ పై అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ యాదగిరిగుట్ట ఆలయానికి ట్రస్టు బోర్డు ఏర్పాటు చేయడం ద్వారా ఆలయానికి పూర్వ వైభవం వస్తుందన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానానికి ట్రస్టు బోర్డు ఏర్పాటు చేయడం చాలా సంతోషం. యాదగిరిగుట్ట ఆలయానికి దేశం నలుముల నుండి భక్తులు వచ్చి తమ మొక్కులను చెల్లించు కుంటున్నారు. గతంలో ఉన్న ట్రస్టు బోర్డుని నిర్వీర్యం చేశారు. వైటిడిఏ పేరు అభివృద్ధి మీద స్థానికుల యొక్క భూములు తీసుకొని అభివృద్ధి చేయలేదు. ఆలయం నిర్మాణం చేసినప్పటికి భక్తులకు ఎలాంటి సదుపాయాలు కల్పించలేదు. యాదగిరిగుట్ట ఆలయ వార్షిక ఆదాయం 224 కోట్ల రూపాయల వస్తుంది. యాదాద్రి కొండపైన గతంలో 8 , 9 ఎకరాల్లో చాలా సత్రాలు ఉండేవి..కానీ ఇప్పుడు నిద్ర చేయడానికి స్థలం లేదన్నారు..కానీ ఈ ప్రభుత్వం వచ్చాక భక్తులు నిద్ర చేయడం కోసం డార్మెంటరీ హాల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ట్రస్టు బోర్డు ఏర్పాటు చేయడం వల్ల అనేక రకాల సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఇదే యాదాద్రిలో టెంపుల్ సిటీ లో 1224 ఎకరాల భూమీ ఉంది..కాని అక్కడ ఎలాంటి అభివృద్ధి జరపలేదన్నారు. ఆ భూమి లో అభివృద్ధి కోసం ఎంతో మంది దాతలు ముందుకు వచ్చిన ట్రస్టు బోర్డు లేక వెనక్కి వెళుతున్నారు. ఈ ట్రస్టు బోర్డు ద్వారా అక్కడ కూడా అభివృద్ధి చేయ వచ్చాన్నారు. స్థానికులు , బయట నుండి వచ్చే వేదపడితుల కోసం వేద పాఠశాల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు. గత ప్రభుత్వం వల్ల యాదగిరిగుట్ట అభివృద్ధి పేరుమీద స్థానిక ప్రజలు భూములు , షాపులు కోల్పోయరని వారికి న్యాయం చేయాలన్నారు.రాష్ట్ర నలుమూలల 40 , 50 వేల మంది భక్తులు వస్తున్న నేపథ్యంలో పార్కింగ్ సమస్య ఎక్కువగా ఉంది. 2 వేల నుండి 5 వేల కార్లు నిలిపేందుకు పార్కింగ్ సౌకర్యం కల్పించాలని , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కోరామన్నారు. గతంలో ఉండే ఆచారాలు గత ప్రభుత్వం నిలిపివేసింది. ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చాక కొబ్బరికాయ కొట్టే స్థలం , డార్మెంటరీ హాల్ ఓపెనింగ్ , షాపుల పునరుద్ధరణ , ఆటోలను కొండపైకి అనుమతి , శటగోపం , లాంటి ఆచారాలను పునరుద్ధరించాము. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మంత్రి శ్రీధర్ బాబు చొరవతో 350 ఆటోలు కొండపైకి అనుమతించాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ గార్ల నిర్ణయం సాహసోపేత నిర్ణయమన్నారు. భారత దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఆలయ గోపురానికి బంగారు తాపడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొండా సురేఖ గార్ల చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. యాదగిరిగుట్ట అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది. ఈ ట్రస్ట్ బోర్డు వల్ల యాదగిరిగుట్టకు పూర్వ వైభవం తీసుకోస్తామన్నారు. పూర్వ వైభవం తీసుకొచ్చి ప్రపంచ వ్యాప్తంగా శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆశీస్సులు ఉండే విధంగా ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ బడ్జెట్ లో కూడా యాదగిరిగుట్ట అభివృద్ధి చేసేందుకు ఎక్కువ నిధులు కేటాయించాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య కోరుతున్నామన్నారు.

## నకిలీ వైద్య సర్టిఫికెట్లు సృష్టించి జాబు ఇప్పించాలని చూసిన ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**-ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్...**




**ఇల్లంతకుంట మార్చి 18 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** నకిలీ వైద్య సర్టిఫికెట్లు సృష్టించి జాబు ఇప్పించాలని చూసిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇల్లంతకుంట ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు వివరాలోకి వెళ్తే కొండ ఇందిరా తండ్రి హనుమంత రెడ్డి,40 సంవత్సరాలు,గ్రామం ఇల్లంతకుంట మండలం లోని గాలిపల్లి గ్రామంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ గా పనిచేస్తున్న ఆమె తేదీ 08.03.2025 రోజున దరఖాస్తు ఇవ్వగా గాలిపల్లి పివిసి నందు ఆఫీస్ సబార్డినేట్ అటెండర్ గా పనిచేస్తున్న కత్తి దేవమ్మ భర్త భూమయ్య ,55 సంవత్సరాలు మాదిగ మల్లాపూర్ బోయిన్పల్లి మండలం ఆమె లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నానని మెడికల్ ఇన్వాల్యుడేషన్ కోసం రాజన్న సిరిసిల్ల కలెక్టర్ కు దరఖాస్తు పెట్టుకోగా అట్టి దరఖాస్తును కలెక్టర్ వెరిఫికేషన్ చేయించగా కత్తి దేవమ్మ నకిలీ మెడికల్ రిపోర్ట్స్ సమర్పించినాదని ఫిర్యాదు పై ఇల్లంతకుంట ఎస్సై శ్రీకాంత్ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా కత్తి దేవమ్మ భర్త భూమయ్య మల్లాపూర్ బోయిన్పల్లి మండలం ఆమెను విచారించగా ఆమె తన ఆరోగ్య పరిస్థితి బాలేదు అని మెడికల్ ఇన్వాల్యుడేషన్ ద్వారా ఆమె కూతురికి ఉద్యోగం పెట్టించాలి అనే ఉద్దేశంతోటి ఆమెకు తెలిసినటువంటి కరీంనగర్ కు చెందిన రిటైర్డ్ అయిన వెటర్నరీ డిపార్ట్మెంట్ కు చెందిన జేరిపోతుల సంజీవ్ తండ్రి పోచయ్య అనే అతనిని సంప్రదించగా సంజీవ్ తన వద్ద రూపాయలు 32 వేలు తీసుకొని తర్వాత సంజీవ్ అతనికి పరిచయం ఉన్న రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగి అయినా విక్కుర్తి కనకయ్య గ్రామం కరీంనగర్ కలవగా కత్తి దేవమ్మ పేరుతో ఉన్న సన్ షైన్ హాస్పిటల్ కరీంనగర్ కు సంబంధించిన పలు నకిలీ మెడికల్ సర్టిఫికెట్లు లను కనుకయ్య అనునతడు సంజీవ్ కు ఇవ్వగా,ఇట్టి మెడికల్ సర్టిఫికెట్లను సంజీవ్ కత్తి దేవమ్మ కు ఇచ్చినాడు అని విచారణలో తేలినాది.తదుపరి వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిడం జరిగింది ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగుతుందని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

## 10 వ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు పంపిణీ చేసిన శంకర ఫౌండేషన్ సుధారాణి



**వేములవాడ మార్చి 18 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** చాముండేశ్వరి పొదశాలి కర్ణాటక రాష్ట్రంలో కలగి గ్రామంలో శంకర ఫౌండేషన్ సుధా జోషి మంగళవారం పేద బడుగు బలహీన వర్గాల పదవ తరగతి విద్యార్థులకు శంకర ఫౌండేషన్ సుధారాణి విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు పంపిణీ చేశారు.విద్యార్థులు మంచి ఉన్నత మైన మార్కులు సాధించి స్కూలుకు మంచి పేరు తేవాలని సుధారాణి కోరుతున్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలాభిషేకం..



**కరీంనగర్,మార్చి18( మన వార్త ప్రతినిధి):** బీసీ సంక్షేమ సంఘం నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పోరాట ఫలితంగానే స్థానిక సంస్థల్లో విద్యా ,ఉద్యోగాలలో42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ బిసి సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన రెండు బిల్లులకు శాసనసభ ఆమోదం తెలపడం పై బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి తెలంగాణ చౌక్ లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ పాలాభిషేకం చేశారు.అనంతరం నాగుల కనకయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు తర్వాత శాసనసభల్లో బీసీ రిజర్వేషన్ల 42 శాతం పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని కొనియాడారు. పెంచిన 42 శాతం రిజర్వేషన్లను కేంద్రం ఆమోదం తెలపడానికి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అఖిలపక్ష ఎంపీలతో కలిసి పార్లమెంటు సమావేశాల్లో బిల్లు పెట్టి ఆమోదం అయ్యేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారాజు రాకేష్ చారి ,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి జివిస్ ఆనంద్, ఉపాధ్యక్షులు దుంపట్టపల్లి మురళి, బియ్యని తిరుపతి ,మహేష్ తో పాటు బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## మానవ మనుగడకు ప్రకృతే ఆధారం..



**-ఎస్సార్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రామకృష్ణ..**

**జమ్మికుంట,మార్చి 18( మన వార్త ప్రతినిధి):** ప్రకృతి, పర్యావరణం పైనే మానవ మనుగడ ఆధారపడి ఉందని కరీంనగర్ ఎస్సార్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. రామకృష్ణ అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ %డ% పీజి కళాశాలలో తెలుగు, ఆంగ్లం విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. రమేష్ అధ్యక్షతన భారతీయ సాహిత్యంలో పర్యావరణ పరికల్పన అనే అంశంపై మంగళవారం ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ స్థాయి సెమివార్ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం సావనీర్ పుస్తకం ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి లేకుండా మానవ మనుగడ కష్టమన్నారు. ప్రకృతి పర్యావరణం పై వందల సంఖ్యలో కవులు, రచయితలు రచనలు చేశారని చెప్పారు. పర్యావరణ విధ్వంసానికి వ్యతిరేకంగా చిప్కో, నర్మదా బచావో వంటి ప్రజా ఉద్యమాలు పుట్టుకొచ్చాయన్నారు. పర్యావరణ విధ్వంసం ఎలా జరిగిందో కవులు, రచయితలు తమ రచనలలో ప్రతిభింబించారన్నారు. పర్యావరణ సమతౌల్యం లోపిస్తే సమస్త జీవుల మనుగడకు ప్రమాదమన్నారు. ప్రకృతి వల్లే వర్షాలు కురిసి, పచ్చదనం ఏర్పడి, పంటలు పండుతున్నాయన్నారు. ప్రకృతిని ఆరాధించే సంస్కృతి గల గొప్పదేశం భారతదేశమన్నారు. పర్యావరణ లోపం వల్లనే అకస్మాత్తుగా ప్రకృతి వైపరీత్యాలు వస్తున్నాయని పేర్కొన్నారు. వాతావరణ కాలుష్యం వల్ల క్యాన్సర్ వంటి అనేక రోగాలు వస్తున్నాయన్నారు. పచ్చదనం, పర్యావరణం పెంపొందించడానికి ప్రతి విద్యార్థి మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎన్ ఐ టి కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ ఎం.రాజావిశ్వనాథం, హుజరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. ఇందిరాదేవి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్. ఓదెలు కుమార్, డా. శ్యామల, ఉమాకిరణ్, శ్రీనివాస్, అధ్యాపకులు డా.గణేష్, డా.రాజేంద్రం, కిరణ్ కుమార్, డా.రవి, పి.శ్రీనివాస్ రెడ్డి, డా. ఉమాదేవి, రాజకుమార్, అరుణ్ రాజ్, సాయికుమార్ ప్రశాంత్, వివిధ కళాశాలల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లు చట్టం చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు



**మార్చి 18 మన వార్తా ప్రతినిధి.** కల్వకుర్తి పట్టణంలో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు మేకల రాజేందర్ మాట్లాడుతూ దశాబ్దాలుగా రాజకీయంగా విద్యాపరంగాఉద్యోగాలపరంగా అవకాశాలు కోల్పోతున్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు విద్య ఉద్యోగ రాజకీయ అవకాశాలలోకల్పించడానికి రూపొందించిన బిల్లును తెలంగాణరాష్ట్రశాసనసభలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టడం ఆ బిల్లుకు భారతీయ రాష్ట్ర సమితి భారతీయ జనతా పార్టీ సిపిఐ ఎంఐఎం పార్టీలు సంపూర్ణంగా మద్దతు తెలపడం జరిగింది. ఈ బిల్లును స్వాగతిస్తూ చొరవ తీసుకున్న కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సబ్ ప్లాన్ సాధనకమిటీతరఫునధన్యవాదాలుతెలియజేస్తున్నాను.అదేవిధంగా కేవలం బిల్లుతయారుచేసికేంద్రప్రభుత్వానికి పంపించడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ ఆర్డినెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. ఇంతకుముందుకు తమిళనాడు రాష్ట్రంలో ఏ విధంగా అయితే 50% నుంచి రిజర్వేషన్లు ఇస్తున్నారు దేశవ్యాప్తంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తో కలిపి 60 శాతం ఉన్నది కాబట్టి ఇప్పుడు బీసీ బిల్లుకు ఎలాంటి అడ్డంకులు ఉండవని స్పష్టంగా తెలుస్తుంది.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కూడా 70 ఏళ్ల చరిత్రలోబీసీలురాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబాటుతనంతెలంగాణలో కనబడుతుంది కాబట్టి తమిళనాడులో మాదిరిగా బీసీ బిల్లును షెడ్యూల్ 9 లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ సందర్భంగా బీసీ బిల్లు పెట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆమోదం పొందేలా చేసిన బిఆర్ఎస్ బిజెపి సిపిఐ ఎంఐఎం పార్టీలకు ధన్యవాదాలుతెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి గోపాల్ ముఖ్య సలహాదారులు సదానందం గౌడ్ కానుగుల జంగయ్య, రమేష్ బాబు,భాను చందర్, భాస్కర్ పాల్గొన్నారు.

## బీసీలకు రాజకీయంగా, విద్య, ఉద్యోగ పరంగా, అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్లు ఆమోదంపై హర్షం



**వేములవాడ మార్చి 18 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదంతో సరిపెట్టకుండ, చట్ట బద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలని విజ్ఞప్తి.బీసీ రిజర్వేషన్ల అమలులో శాస్త్రీయ పద్ధతి పాటించాలని విజ్ఞప్తిపొలాస నరేందర్ అధ్యక్షులు సిరిసిల్లా జిల్లా మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం బీసీలకు స్థానిక సంస్థల్లో,విద్యలో ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ప్రవేశపెట్టిన బిల్లును ఏకగ్రీవంగా ఆమోదము తెలిపిన శాసనసభకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ ధన్యవాదాలు తెలిపారు. బీసీలకు రాజకీయంగా, విద్యపరంగా, ఉద్యోగ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి,ఏకగ్రీవంగా బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదం తెలిపిన వివిధ రాజకీయ పార్టీల శాసన సభ్యులకు రాజన్న సిరిసిల్లా జిల్లా మరియు ఉమ్మడీ కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం పక్షాన సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ ధన్యవాదాలు తెలిపారు.అసెంబ్లీలో నిన్న బీసీల రిజర్వేషన్లకు సంబంధించిన రెండు బిల్లులకు ఏకగ్రీవంగా ఆమోదం తెలుపడం హర్షణీయం మనీ,అట్టి బిల్లులను పార్లమెంటులో కూడ ఆమోదం పెందేలాగ కృషిచేయాలని,చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించేలాగ కృషి చేయాలని,రిజర్వేషన్ల అమలులో శాస్త్రీయ పద్ధతి పాటించాలని,భవిష్యత్తులో కోర్టు పరంగా గాని,రిజర్వేషన్ల అమలులో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా, రాష్ట్ర ప్రభుత్వం తో పాటుగా అన్ని రాజకీయ పార్టీలు కృషిచేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం పక్షాన, రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం పక్షాన జిల్లా అధ్యక్షులు పోలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు.అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదంతోనే సరిపెట్టకుండా,రిజర్వేషన్ల అమలుకు కృషి చేయాలని,అందుకు బీసీ సాధికారిత సంఘం తో పాటుగా అన్ని బీసీ కుల సంఘాలు ఐక్యంగా మీ వెంట ఉంటారని నరేందర్ అన్నారు.

## రాజన్న సేవలో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్, రిటైర్డ్ జస్టిస్



**వేములవాడ మార్చి 18 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్,రిటైర్ జస్టిస్ దేవరాజు నాగార్జున్ మంగళవారం వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వారికి ఆలయ అర్చకులు వేద పండితులు స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం తర్వాత అర్చకులు వారిని ఆశీర్వదించగా ఈవో వినోద్ రెడ్డి లడ్డు ప్రసాదం అందజేశారు.కోడె మొక్కులు సైతం చెల్లించుకోని సేవలో తరించారు.వారి వెంట ఆలయ ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్,పర్యవేక్షకులు శ్రీకాంతాచారి,ఆలయ ఇన్స్పెక్టర్ నరేందర్,జూనియర్ అసిస్టెంట్ సింహాచారి,పోలీస్ సిబ్బందిహాఉన్నారు.

## వ్యవసాయ మార్కెట్ మహిళా సిబ్బందికి చీరల పంపిణీ..



**జమ్మికుంట, మార్చి 17( మన వార్త ప్రతినిధి):** మహిళ సిబ్బందికి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం చీరలు పంపిణీ చేశారు.జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి హెూలీ పండుగను పురస్కరించుకొని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం సోమవారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ హెూలీ పండుగను పురస్కరించుకొని తమ కార్యాలయంలో పనిచేస్తున్న తోటి మహిళా సోదరిమణులకు చీరలు పంపిణీ చేయడం తనకు చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఉత్తర తెలంగాణలోని రెండో స్థానంలో ఉన్న అతిపెద్ద జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తను కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు.మహిళ సోదరీమణులకు ఏ సమస్యలున్న తన దృష్టికి తీసుకువస్తే రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ల సహకారంతో తను మార్కెట్ చైర్మన్ ఉన్నంతకాలం మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయం మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రెటరీ ఆర్ మల్లేశం, ద్వితీయ శ్రేణి సెక్రెటరీ ఎన్ రాజు మరియు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోటి పరీక్షలకు ఉపయోగ పడేలా గ్రంథాలయాల అభివృద్ధి చేస్తాం



**హుజురాబాద్,మార్చి 18( మన వార్త ప్రతినిధి):**రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతీ,యువకులకు చేయూత అందిస్తున్నామని అలాగే హుజురాబాద్ పట్టణంలోని గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేసి పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా తయారుచేస్తామని కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేషం,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు హుజురాబాద్ పట్టణంలోని గ్రంథాలయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ తో కలిసి సందర్శించారు.వసతులపై ఆరా తీశారు.1994లో మాజీ ఎంపీ స్వర్గీయ వొడితల రాజేశ్వర్ రావు చేతుల మీదుగా ప్రారంభం కాగా మరల ప్రణవ్ చేతుల మీదుగా అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నామని,పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఇరువురు పరిశీలించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీలో మీడియా పాయింట్ వేదికగా ఆరోపణలు చేసిన కౌశిక్ రెడ్డి వార్డు మెంబర్ కి ఎక్కువ ఎమ్మెల్యే కి తక్కువ అని,హుజురాబాద్ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెడితే చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.స్థాయి గురించి మాట్లాడే కౌశిక్ రెడ్డి నీ స్థాయి ఏంటో తెలుసుకోవాలని,సొంత ఇమేజ్ తో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యారని అది గమనించాలని హితవు పలికారు.ఇదే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కేసీఆర్ గురించి ఏమన్నాడో సామాజిక మాధ్యమాల్లో ఇంకా ఉన్నాయని వాటిని గుర్తు చేసుకోవాలని,కాంగ్రెస్ పార్టీ,సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వకపోతే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేవాడా అని,అప్పుడు మీ పరిస్థితి ఎంటో ఆలోచించుకోవాలని అన్నారు.అభివృద్ధిపై సోయిలేని కౌశిక్ రెడ్డి కనీసం హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల గురించి కూడా ఆలోచించడంలేదని సకాలంలో పంచాల్సిన సీఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మి చెక్కులను ఒక్క రోజు ముందు పంచితే లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.పేద ప్రజల కోసం ప్రభుత్వం,మేము ఆలోచిస్తే తన రాజకీయ లబ్దికోసం పేద ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని ఇది ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ప్రజలను ఇబ్బంది పెట్టే పనులు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య,నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.